క్లుప్తంగా

పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జేవీవీ నాయకులు

కడప కల్చరల్ : చెకుముకి సైన్స్ సంబరాల ప్రచార పోస్టర్లను కడప జిల్లా కమిటీ సభ్యులు నగరంలో సోమవారం ఆవిష్కరించారు. సంస్థ రాష్ట్ర మాజీ అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మురళీధర్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచేందుకు, వారిలోని సృజనను వెలికి తెచ్చేందుకు యేటా ప్రభుత్వ సహకారంతో 8 నుంచి 10 తరగతుల విద్యార్థులకు చెకుముకి సంబరాలు నిర్వహిస్తోందన్నారు. మండల, జిల్లా స్థాయి, చివరగా రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, దేవదత్తం, సరస్వతి, శివరాం, వెంకటేశ్వర్లు, దేవమణి తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్‌కు మరమ్మతులు



పైపులైన్‌కు మరమ్మతులు చేసిన దృశ్యం

సాక్షి ఎఫెక్ట్

కడప కార్పొరేషన్ : కడప నగరం రామాంజనేయపురంలోని జర్నలిస్టుకాలనీలో లీకవుతున్న పైపులైన్‌కు నగరపాలక సిబ్బంది మరమ్మతులు చేశారు. దీంతో తాగునీటి వృథా ఆగిపోయింది. పైపులైన్ పగిలిపోయి వారం రోజులుగా తాగునీరు వృథా అవుతున్న విషయంపై ఈనెల 1వ తేది 'సాక్షి' వార్త ప్రచురించింది. దీనిపై స్పందించిన అధికారులు పైపులైన్‌ను మరమ్మతులు చేశారు.

వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడికి సత్కారం



రమేష్ యాదవ్‌ను సన్మానిస్తున్న నాయకులు

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్‌రెడ్డి, కడప మేయర్ కె. సురేష్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషాలు ఆయన్ను అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలను ఐక్యం చేసి వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన బీఈడీ పరీక్షలు

కడప ఎడ్యుకేషన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం బీఈడీ సెమిస్టర్ పరీక్షలు జిల్లావ్యాప్తంగా సోమవారం ముగిశాయి. గత నెల 27వ తేదీన జిల్లాలోని16 కేంద్రాలలో ప్రారంభమైన ఈ పరీక్షలకు 4,062 మంది విద్యార్థులు హాజరయ్యారు. కడపలోని ఎస్వీ బీఈడీ కాలేజీ, శ్రీహరి డిగ్రీ కళాశాల కేంద్రాలను, అలాగే లేవాకు నారపరెడ్డి బీఈడీ కళాశాల, భారత్ బీఈడీ కాలేజీ కేంద్రాలను వైవీయూ ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య ఎస్. రఘునాథ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎన్.ఈశ్వర రెడ్డి తనిఖీ చేశారు.

యువకుడి ఆత్మహత్య



ఉపేంద్రకుమార్ మృతదేహం

కడప అర్బన్ : కడప నగరంలోని వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జిలేబీ తయారీ దుకాణంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఉపేంద్రకుమార్ (24) అనే యువకుడు ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత కొన్ని సంవత్సరాలుగా జిలేబి సెంటర్‌లోనే పనిచేస్తున్నాడు. కుటుంబసభ్యులు ఎవరూ పట్టించుకోకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై సోమవారం దుకాణంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ జి. అమర్‌నాథ్‌రెడ్డి తెలియజేశారు.

డీఈఓకు వినతి

కడప ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయులకు బోధనేతర పనులు రద్దుచేసి బోధనకు మాత్రమే పరిమితం చేయడంతోపాటు ప్రత్యేకించి మరుగుదొడ్ల ఫోటోలను తీసే బాధ్యత నుండి తొలగించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు డిమాండ్ చేశారు. ఈ విషయమై సోమవారం డీఈఓ మర్రెడ్డి అనురాధను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు రవికుమార్ నాయకులు పాల్గొన్నారు.

9 నుంచి కేవీకేలో శిక్షణ

కడప అగ్రికల్చర్ : నగర శివార్లలోని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు అగ్రిప్రాడెక్టు వ్యాపార యూనిట్ ఏర్పాటుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కేవీకే జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ వీరయ్య తెలిపారు. 8వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. పేర్ల నమోదుకు 98856 68592 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

మరపురాని మహానేత వైఎస్సార్

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్‌రెడ్డి
- కడప నగరంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి
- పలుచోట్ల సేవా కార్యక్రమాలు



హెడ్‌పోస్టాఫీసు వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా తదితరులు

కడప కార్పొరేషన్ : మరపురాని మహానేత వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా స్థానిక హెడ్ పోస్టాఫీసు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషాతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ ఈ లోకం విడిచి పదిహేనేళ్లు పూర్తయినా ప్రజల హృదయాల్లో ఆయన జీవించే ఉన్నారన్నారు. ప్రజల అవసరాలను తీర్చే విధంగా రాష్ట్రాన్ని పాలించిన ఆయనను జనం ఎప్పటికీ మరువలేరన్నారు. మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా మాట్లాడుతూ నిరుపేదల జీవితాలను మార్చేలా వైఎస్సార్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. దేశానికే ఆదర్శవంతమైన పాలన అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వైఎస్సార్ ఆశయ సాధన కోసం తామంతా కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కడప మేయర్ కె. సురేష్ బాబు, రాజంపేట, బద్వేల్ ఎమ్మెల్యేలు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, డా. దాసరి సుధ, సోషల్ వెల్ఫేర్ బోర్డు మాజీ ఛైర్మన్ పులి సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు జయచంద్రారెడ్డి, బీహెచ్ ఇలియాస్, సుభాన్‌బాషా, వేణుగోపాల్ నాయక్, కరిముల్లా, యానాదయ్య, శ్రీరంజన్‌రెడ్డి, ఆర్‌పీ రమణ, బండి ప్రసాద్, ఏ1నాగరాజు, సీహెచ్ సునీల్, షఫీవుల్లా, మహిళా నేతలు పత్తిరాజేశ్వరి, హైమావతి, ఉమామహేశ్వరి, తులశమ్మ, బి. మరియలు, సునీత, మల్లీశ్వరి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సువర్ణపాలన అందించిన ఘనత వైఎస్సార్‌దే

రాష్ట్రంలో సువర్ణపాలన అందించిన ఘనత ఒక్క వైఎస్సార్‌కే దక్కుతుందని కడప మేయర్ కె. సురేష్ బాబు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జలయజ్ఞం చేపట్టి కరువు కాటకాలతో అల్లాడుతున్న రాయలసీమను సస్యశ్యామలం చేశారన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలను ఉన్నత చదువులు చదివించారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్, 108, 104, ఆరోగ్యశ్రీ పథకాలు దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందాయని గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ వైఎస్సార్ మన మధ్య లేకపోయినా ప్రజల హృదయాల్లో పదిలంగా ఉన్నారన్నారు. పేదలకు ఉచితంగా వైద్యం అందించాలని ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ అపర సంజీవనిలాంటిదన్నారు. వైఎస్సార్‌ను స్ఫూర్తిగా తీసుకొని తామంతా ముందుకు సాగుతామన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు జయచంద్రారెడ్డి, పులి సునీల్, నిత్యానందరెడ్డి, సీహెచ్ వినోద్‌కుమార్, త్యాగరాజు, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

■ వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి క్రిష్ణవేణి ఆధ్వర్యంలో మహిళలకు చీరెలు, దుప్పట్లు పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా వాటిని పేద మహిళలకు అందజేశారు.

■ కడప నగరంలో నమస్తే బోర్డు వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పి. జయచంద్రారెడ్డి, రాణాప్రతాప్, 8వ డివిజన్ ఇన్‌చార్జి ఏ. బాలక్రిష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ జమ్మిరెడ్డి తదితరులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైఎస్సార్ చేసిన సేవలను కొనియాడారు.

■ ఆలంఖాన్‌పల్లె వద్దనున్న ఇర్కాన్ సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఐటీ విభాగం నాయకులు పోతుల శివారెడ్డి, 50వ డివిజన్ ఇన్‌చార్జి కె. రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు హరి, అశోక్, వెంకట రమణ, టింకు, సూరి పాల్గొన్నారు.

■ వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు యల్లారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక చిన్నచౌకు పోలీస్‌స్టేషన్ ఎదుట ఉన్న వైఎస్సార్ మండపంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

■ తిరుపతి రోడ్డులోని బైపాస్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి 3వ డివిజన్ ఇన్‌చార్జి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వీరారెడ్డి, నజీర్, ప్రసాద్‌రెడ్డి, వెంకట రమణ, సూర్యనారాయణరెడ్డి, చందు, క్రిష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

■ వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా కడప నగరంలోని ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గృహంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నగర అధ్యక్షుడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ ఇన్‌చార్జి ఐస్‌క్రీం రవి, నిశాంత్, చిన్ని, చంద్ర ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు

■ కడప నగరంలోని ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్‌లో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదిత్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రహీం, సైఫుద్దీన్, ఇబ్రహీం మియ్యా, శివశంకర్, చందు, మదన్ పాల్గొన్నారు.



పేద మహిళలకు చీరెలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్‌లో అన్నదాన కార్యక్రమ ప్రారంభంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్‌రెడ్డి, నాయకులు



నమస్తే బోర్డు వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న పార్టీ నాయకులు



ఇర్కాన్ సర్కిల్‌లో జోహార్ వైఎస్సార్ అంటూ నినదిస్తున్న పార్టీ నేతలు



తిరుపతి రోడ్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న పార్టీ నాయకులు



చిన్నచౌకు పోలీస్‌స్టేషన్ ఎదుట అన్నదానం చేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు యల్లారెడ్డి

రాణించిన అనంత బ్యాట్స్‌మెన్

రెండు సెంచరీలు నమోదు



సూర్యతేజారెడ్డి, కర్నూలు, (4 వికెట్లు)



అర్జున్ టెండూల్కర్, అనంతపురం (165 పరుగులు)



అస్లాం, కడప (5 వికెట్లు)



దత్తారెడ్డి, అనంతపురం (181 పరుగులు)

కడప స్పోర్ట్స్ : కడప నగరంలో నిర్వహిస్తున్న ఏసీఏ అండర్–23 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో అనంత బ్యాట్స్‌మెన్ సెంచరీలతో చెలరేగారు. వైఎస్ రాజారెడ్డి–ఏసీఏ మైదానంలో నిర్వహించిన మ్యాచ్‌లో 139 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బరిలోకి దిగిన అనంతపురం జట్టు రెండో రోజు 107.4 ఓవర్లలో 553 పరుగుల భారీ స్కోరు చేసింది. జట్టులోని బ్యాట్స్‌మన్ అర్జున్ టెండూల్కర్ 128 బంతుల్లో 22 ఫోర్లు, 7 సిక్సర్లతో 165 పరుగులు చేశాడు. ఈయనకు జతగా ఎం.కె.దత్తారెడ్డి 155 బంతుల్లో 13 ఫోర్లు, 11 సిక్సర్‌లతో రాణించాడు. కడప బౌలర్లు అస్లాం 5, ఆదిల్ హుస్సేన్ 4 వికెట్లు తీశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన కడప జట్టు 2.3 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 12 పరుగులు చేసింది. జట్టులోని వాసుదేవరాజు 2 పరుగులతో క్రీజులో ఉన్నాడు. అనంత బౌలర్ దీపక్ 2 వికెట్లు తీశారు. వెలుతురు సరిగా లేని కారణంగా మ్యాచ్‌ను నిలిపివేశారు.

కేఎస్‌ఆర్‌ఎం మైదానంలో..

కేఎస్‌ఆర్‌ఎం మైదానంలో నిర్వహించిన మ్యాచ్‌లో 72 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బరిలోకి దిగిన చిత్తూరు జట్టు 65.5 ఓవర్లలో 274 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. జట్టులోని వై.తేజారెడ్డి 131 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సర్‌లతో 114 పరుగులు చేశాడు. నిఖిత్ గౌడ్ 53 పరుగులు చేశాడు. కర్నూలు బౌలర్ ఎ.సాయిసూర్యతేజారెడ్డి 4 వికెట్లు, సాబ్జాన్ బాషా 3 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కర్నూలు జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 40 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 129 పరుగులు చేసింది. జట్టులోని మనోజ్‌రాజు 41 పరుగులు, తౌఫిక్ 35 పరుగులు చేశారు. వర్షం కారణంగా వెలుతురు సరిగా లేకపోవడంతో మ్యాచ్‌ను నిలిపివేశారు.

కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీ చేయాలి

కడప ఎడ్యుకేషన్ : జిల్లావ్యాప్తంగా ఉన్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్‌యాదవ్ డిమాండ్ చేశారు. ఈ విషయమై సోమవారం డీఈఓ కార్యాలయ ఏడీ మునీర్‌ఖాన్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరంతోపాటు జిల్లాలోని ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, పులివెందుల, బద్వేల్ ప్రాంతాలలో అన్ని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రైవేట్ పబ్లిషర్స్‌కు చెందిన గైడ్లు, వర్క్ బుక్కులను విద్యార్థులకు ఇష్టానుసారంగా ఇచ్చి వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు.


సోదరభావంతో పండుగలను జరుపుకోవాలి

కడప అర్బన్ : సోదర భావంతో పండుగలు జరుపుకోవాలని, ఒకరి మతాన్ని మరొకరు గౌరవించుకున్నపుడే ఎలాంటి సమస్యలు ఉండవనీ కడప టూటౌన్ సీఐ నాగార్జున సూచించారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సోమవారం శాంతి కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అందరూ శాంతియుతంగా పండుగ జరుపుకోవాలన్నారు.

వ్యాసరచన పోటీ పోస్టర్ల ఆవిష్కరణ

కడప కల్చరల్ : మహా ప్రవక్త మహమ్మద్ జీవితంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నామని కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఎఫ్‌ఎం ముక్తార్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు సంస్థ కార్యాలయంలో పోటీకి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ ఏడాది సెప్టెంబరు 29న ఉర్దూ, ఇంగ్లీషు, తెలుగుభాషల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. జూనియర్ విభాగంలో 6 నుంచి 10వ తరగతి, సీనియర్స్‌గా ఇంటర్ నుంచి 25 సంవత్సరాలలోపు వయస్సుగల వారు. మూడవ విభాగంలో మదరసా బాలబాలికలకు ఈ పోటీ ఉంటుందన్నారు.

రిమ్స్ మార్చురీలో మృతదేహం



కడప అర్బన్ : చింతకొమ్మదిన్నె మండలం జమాల్‌పల్లె గ్రామస్తుడు నారాయణ (60) అనే పేరు, చిరునామాతో గత నెల 2వ తేదీన అనారోగ్యంతో బాధపడుతుండగా రిమ్స్‌లో చేర్పించారు. ఆయన చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. అతని మృతదేహాన్ని మార్చురీలో వుంచారు. ఎవరైనా అతని బంధువులు తగిన ఆధారాలతో తమను సంప్రదించాలని రిమ్స్ ఆర్‌ఎంఓ డాక్టర్ వై. శ్రీనివాసులు తెలియజేశారు.

అన్నదానం

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఆర్టీసీ కానిస్టేబుల్ గుడ్లకొండ రవి, పురుషోత్తంలు సోమవారం కడప నగరంలోని బృంద వృద్ధాశ్రమం, జిల్లా పరిషత్ వద్దగల ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గృహంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కడప డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీశైలం శివయ్య కుమారుడు డాక్టర్ శ్రీధర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బృంద వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. అలాగే హైదరాబాదులోని కమిల్ లఖాని కుమార్తె కిరణ్ లఖాని జన్మదిన సందర్భంగా ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గృహంలో అన్నదానం చేశామన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీఆర్‌డీఏ పీడీ ఆనంద్ నాయక్, డీవైఎఫ్‌ఐ నాయకులు

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని డీఆర్‌డీఏ పీడీ ఆనంద్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఏ కార్యాలయంలో మట్టి గణపతులు ప్రతిష్ఠిద్దాం – పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ నెల 7 న జరిగే గణపతి పండుగ జిల్లా ప్రజలు సంతోషంగా కుటుంబసమేతంగా జరుపుకోవాలన్నారు. మట్టి గణపతులు ప్రతిష్ఠించి పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివ కుమార్, జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, నాయకులు పాల్గొన్నారు.

బ్రౌన్ కేంద్రాన్ని స్వతంత్ర సంస్థగా మార్చాలి

కడప కల్చరల్ : కడప నగరంలోని సీపీ బ్రౌన్ స్మారక భాషా పరిశోధన కేంద్రాన్ని స్వతంత్ర్య సంస్థగా మార్చాలని గ్రంథాలయ సలహా మండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం కలెక్టర్‌కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ సమర్పించారు. వైవీయూ ఆధ్వర్యంలో ఉన్న బ్రౌన్ కేంద్రం నిర్మాణానికి తన తండ్రి డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రితో పాటు పలువురు శ్రమించారని తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధి, నూతన భవనాల అవసరం, అందుకోసం చేసిన ప్రయత్నాలు గురించి వివరించారు. భవనాల కోసం స్థలసేకరణ, నిర్మాణం కోసం నిధులు, మంజూరైన వాటిని వినియోగించుకోవడంలో విఫలమయ్యారని, అందుకే ఆ విషయంలో పురోగతి లేకపోవడం బాధాకరమన్నారు. అందువల్ల బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రాన్ని వైవీయూ పరిధి నుంచి తప్పించాలని, జిల్లా కలెక్టర్ చీఫ్ ప్యాట్రన్‌గా ఉండిన సలహా మండలిని నూతనంగా ఏర్పాటు చేయాలని కోరారు. సలహా మండలిలోని 12 మందిలో నలుగురు సభ్యులు కాలం చేశారని, ఆ స్థానంలో ఇంతవరకు ఎవరినీ నియమించలేదని తెలిపారు.

రిమ్స్ పీజీ వైద్య విద్యార్థి ప్రతిభ



డాక్టర్ బి. విజయకుమార్‌ను అభినందిస్తున్న రిమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ, వైద్యాధికారులు

కడప అర్బన్ : రిమ్స్ లో ప్రభుత్వ వైద్య కళాశాల పీజీ వైద్య విద్యార్థి ప్రతిభ చాటారు. శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల తిరుపతిలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ అండ్ సోషల్ మెడిసిన్, ఇండియన్ అకాడమీ ఆఫ్ పబ్లిక్ హెల్త్ వారు సంయుక్తంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి సదస్సులో ప్రభుత్వవైద్య కళాశాల కడప కమ్యూనిటీ మెడిసిన్ పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. పోస్టర్ ప్రెజెంటేషన్ అంశంలో పీజీ విద్యార్థి డాక్టర్ బి. విజయ్‌కుమార్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విజయ్‌కుమార్‌ను వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. సురేఖ, విభాధిపతి డాక్టర్ గోపీకృష్ణ అభినందించారు.

అగ్రగామి బీమా సంస్థ ఎల్ఐసీ

సీనియర్ డివిజనల్ మేనేజర్ జీకేఆర్‌వీ రవికుమార్



మాట్లాడుతున్న సీనియర్ డివిజనల్ మేనేజర్ జీకేఆర్‌వీ రవికుమార్

కడప కల్చరల్ : దేశంలోని బీమా సంస్థలన్నింటిలోనూ ఎల్ఐసీ అగ్రగామిగా నిలుస్తోందని సీనియర్ డివిజనల్ మేనేజర్ జీకేఆర్‌వీ రవికుమార్ అన్నారు. సోమవారం ఆయన సంస్థ కార్యాలయంలో మాట్లాడుతూ మారుతున్న ప్రజల ఆకాంక్షల మేరకు ప్రస్తుతం 41 రకాల వ్యక్తిగత బీమా, 12 రకాల సామూహిక బీమా పథకాలను ఎల్ఐసీ అందిస్తోందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలోనే 2.04 కోట్ల వ్యక్తిగత పాలసీలు, 4.14 కోట్ల మందికి సామూహిక బీమా ద్వారా రక్షణ అందించిందన్నారు. 98.35 శాతం క్లెయిమ్ లను చెల్లించి విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిందన్నారు. గత సంవత్సరం గ్యారెంటీడ్ లాభాలు ఇచ్చే 'జీవన్ ఉత్సవ్', పిల్లల ఉన్నత చదువుల కోసం 'అమృత్ బాల్' ఆకర్షణీయమైన డెఫర్డ్ పెన్షన్ ప్లాన్ 'న్యూ జీవన్ ధారా–2' తదితర ఏడు పాలసీలకు మార్కెట్లో మంచి ఆదరణ లభిస్తోందన్నారు. సంస్థ కార్యకలాపాలలో డిజిటలైజ్డ్ సేవలు అందిస్తోందని, ఛానల్స్, వాట్సాప్ ద్వారా కూడా పాలసీ సేవలు అందిస్తోందన్నారు. క్లెయిమ్‌ల పరిష్కారంలో కూడా ముందంజలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌డీఎం అధికారులు, ఉద్యోగులచే సంస్థ అభ్యున్నతికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంకు రీజినల్ హెడ్ ఎ.లక్ష్మీతులసి ఉత్సవాల ప్రత్యేక కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎల్ఐసీ విశ్వసనీయత, ఘనతను కొనియాడారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ శ్యామసుందర్‌రావు, సేల్స్ మేనేజర్ సాల్మన్‌రాజు, యూనియన్ నేత రఘునాథరెడ్డి, ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

సర్వకాలాల్లో సాయం చేసే ఆరోగ్యమాత



మరియమాత సందేశం అందజేస్తున్న గురువులు

కడప కల్చరల్ : ఆరోగ్యమాత మనకు సర్వకాలాలలో సహాయం చేస్తుందని, ఆమె మనతో ఉంటే ఆరోగ్యంతోపాటు సిరి సంపదలకు లోటు ఉండదని చిత్తూరు డీన్ కొత్తపల్లి మిట్ట విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ జేమ్స్, కాళహస్తి విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ కిరీటం అన్నారు. ఆరోగ్యమాత నవదిన ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు సోమవారం చిత్తూరు డీన్ కిరీటం దివ్య బలిపూజ సమర్పించగా, ఫాదర్ జేమ్స్ మరియమాత పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మరియమాత స్వరూపాన్ని అలంకరించిన పల్లకీలో ఉంచి విశ్వాసులు చర్చి ప్రాంగణంలో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో పుణ్యక్షేత్ర డైరెక్టర్ రెవ ఫాదర్ ఎండీ ప్రసాదరావు, బిషప్ సెక్రటరీ ఫాదర్ లూర్దురాజు, ఇతర ఫాదర్లు బాలశౌరి, విజయరావు, వరప్రసాద్, మరియన్న, విజయబాబు, సుప్రియన్, మనోహర్, సహాయ డైరెక్టర్ పిల్లి మహేష్, మదర్ సెల్వి రాయప్పన్ ప్రార్థనలు నిర్వహించారు.

నా కుమార్తెను కిడ్నాప్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కడప అర్బన్ : ' సార్.. నా కుమార్తెను కిడ్నాప్ చేశారు.. వారిపై చర్యలు తీసుకోండి సార్..' అంటూ జిల్లాలోని చక్రాయపేట మండలం అద్దాలమర్రికి చెందిన అన్నపూర్ణమ్మ వేదన చెందింది. ఈ మేరకు సోమవారం ప్రజా పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీకి బాధిత మహిళ ఫిర్యాదు చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. 'నా రెండవ కుమార్తె (16)ను కిరణ్ అనే వ్యక్తి గతంలో మాయమాటలు చెప్పి తీసుకుని వెళ్లాడు.. అప్పట్లో చక్రాయపేట పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. తరువాత నా కుమార్తెను కడపలోని హోంలో వుంచారు. తరువాత మాకు అప్పగించారు. నా కుమార్తెను ఇంటికి తీసుకుని వచ్చిన మరుసటి రోజునే మరలా కిరణ్, అతడి తల్లిదండ్రులు, బంధువులతో కలిసి కిడ్నాప్ చేశారు. నా కుమార్తెను అప్పగించి, నిందితులపై తిచర్యలను తీసుకోండి సార్..' అంటూ అన్నపూర్ణమ్మ ఎస్పీని కోరింది. ఈ మేరకు ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ జి.వెంకటరాముడు చక్రాయపేట పోలీసులతో మాట్లాడి వెంటనే నిందితుడిపై చట్టపరంగా చర్యలను తీసుకోవాలని ఆదేశించారు.

జానపద పురస్కారం అందుకున్న 'మూల'

కడప కల్చరల్ : హైదరాబాదుకు చెందిన జానపద సాహిత్య పరిషత్ వారు కడప నగరానికి చెందిన ఆచార్య మూల మల్లికార్జునరెడ్డికి పురస్కారాన్ని ప్రదానం చేశారని సాహితీవేత్త జింకా సుబ్రమణ్యం సోమవారం తెలిపారు. హైదరాబాదులోని కూకట్‌పల్లి లలితకళా నిలయంలో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య సలహాదారులు డాక్టర్ కేవీ రమణాచారి ముఖ్య అతిథిగా హాజరై మూలతోపాటు మరికొందరికి ఈ పురస్కారాలు అందజేశారన్నారు. మల్లికార్జునరెడ్డి పాతికేళ్లుగా పలు రంగాల్లో చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించడం సంతోషదాయకమన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA
E.P. No.16/2024 - O.S. No.472 /2015

Devisetty Supraja, Kadapa City ...Petitioner/D.Hr
Vs
Nikam Sanjay , S/o. N. Krishna, R/at. Door No. 17/80, Y.V. Street, Kisan Complex, Kadapa City and District ...Respondent/J.Dr

NOTICE TO RESPONDENT/J.Dr.

Whereas the above Petitioner/D.Hr filed the above Execution petition before the above Hon'ble Court against the respondent/J.Dr for recovery of E.P. amount of Rs.19,32,818/- with subsequent interest and costs, by way of attach, proclaim sale and sale the schedule property. The above Hon'ble Court is hereby ordered notice to the J.Dr to appear the respondent/J.Dr in the above Court by person or by a pleader on 27/09/2024 at 10.30 A.M. to answer the same, failing which the above execution petition will be disposed of exparte.

SCHEDULE

Kisan complex Apartment house bearing Old D.No.17/80, Municipal Corporation New D.No.17/80 Room No.2 (Ground Floor), RCC Room, situated in Kadapa District, Kadapa Rural/Urban Sub-District, within the area of Kadapa Municipal Corporation in Y.V. Street, located in Sy.No. 30/2B/1A1 bounded by.
East: YV Street Road, West: Joint wall, Lift, Steps
North: Joint Sandu Rastha, South: Room bearing No.1.
Market value is Rs.20,00,000.

By order of the Court

SRI L. RAMA SANJEEVA REDDY, ADVOCATE FOR PETITIONER/D.Hr
RAMA SANJEEVA REDDY, B.A., Lit., LLB., ADVOCATE, KADAPA